

## యూరియా వివరాలు

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 20:** రామన్నపేట మండలంలో యూరియా బుకింగ్ ఆప్ (తొమ్మిదో తారీఖు నుండి ఈరోజు వరకు )ద్వారా 1304 మంది రైతులు 5642 యూరియా బస్తాలు కొనుగోలు చేయడం జరిగినది. 21/2/2026 రోజున ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో 550 బస్తాలు రైతులకు అందుబాటులో ఉంటాయి 22/2/2026 రోజున 444 బస్తాలు అందుబాటులో ఉంటాయి. ఈ విషయాన్ని గమనించి రైతు సోదరులు యాప్ ద్వారా 10 గంటల తర్వాత బుకింగ్ చేసుకొని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం దగ్గర కొనుగోలు చేయగలరు. మహమ్మద్ ఎజాజ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ అధికారి రామన్నపేట మండలం

## కాకునూరులో ఘనంగా బండలాగుడు పోటీలు

**గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా వేడుకలు**

**హాజరైన ఎమ్మెల్యే శంకర్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 20:** కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో సంప్రదాయ బండలాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకలకు ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న హాజరై పోటీలను ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ధైర్యం, దృఢత్వం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. సంప్రదాయాలను సంరక్షించడం సమాజ బాధ్యత అని అన్నారు.మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ఐక్యతకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. యువత సంప్రదాయ క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినియోగదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అండ

- చైర్మన్ చేతుల మీదుగా జేసీబీ అందుకున్న యువ నాయకుడు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 20:** హైదరాబాద్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి నూతన జేసీబీని స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... వినియోగదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.డిపాజిట్లపై ఆకర్షణీయమైన మరియు వడ్డీ రేట్లు అందిస్తున్నామని,ఎంఎస్ఎంఈ యూనిట్లకు వివిధ ప్రభుత్వ పథకాల కింద వ్యాపార రుణాలు విరివిగా మంజూరు చేస్తున్నామని చెప్పారు.సహస్ర పథకం ద్వారా కూడా లాభదాయకమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ జేసీబీ కొనుగోలుకు మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ ఎల్ శిలా, బిజినెస్ మేనేజర్ పి కిషోర్, కొత్తూర్ బ్రాంచ్ మేనేజర్ కే ఉదయశ్రీ సహకారం అందించారు. బ్యాంకు అధికారులకు శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల శిక్షణ పూర్తి.. విధుల్లో నిబద్ధత అవసరం: ఎంపీడీఓ వంశీధర్

- గ్రామ వికాసంలో వార్డు సభ్యులదే కీలక పాత్ర: ముగిసిన వార్డు సభ్యుల తొలి విడత శిక్షణ!





**తొలిఅక్షరం/మాడుగులపల్లి/ఫిబ్రవరి 20:** జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మాడుగులపల్లి మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న 'జనరల్ ఓరియంటేషన్' శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయంలో మొదటి బ్యాచ్ శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ నెల 16న ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు ఐదు రోజుల పాటు ఉత్సాహంగా కొనసాగాయి.ఈ సందర్భంగా మాడుగులపల్లి ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ, వార్డు సభ్యులు తమ విధులను, బాధ్యతలను తెలుసుకోవడం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం, నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ మరియు పారిశుధ్యంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. తదుపరి అనంతరం శిక్షణ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన సభ్యులకు ఎంపీడీవో వంశీధర్ అధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంగీత, జూనియర్ అసిస్టెంట్ షాకిరాబేగం, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలికట్ట 10వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

- నాణ్యత ప్రమాణాలతో డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం
- ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరని బుడ్డా నరసింహ




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 20:** ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో గ్రామదర్శి తేజస్విని, గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణి, బుడ్డా నరసింహ ఆధ్వర్యంలో 10వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కార్యక్రమాలకు శుభారంభం చేశారు. కాలనీలో చాలాకాలంగా నెలకొన్న మురుగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ వాకిటి నవకిరణి బుడ్డా నరసింహ మాట్లాడుతూ...పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని మౌలిక వసతుల పనులు చేపడతామని తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థ పూర్తి కావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు తగ్గి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శంకర్ కు, గ్రామ సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ తేజస్విని,డిప్యూటీ సర్పంచ్ అభినవ్,మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బద్దుల మల్లయ్య, వార్డ్ మెంబర్స్ గుల్లే ప్రమీల కృష్ణయ్య ,గడ్డమీది శ్రీను,గోనెల రాము,బాల్ రత్నం,చౌడాపురం భీమయ్య,చంద్రయ్య, బద్దుల కృష్ణయ్య, ఆర్ల నరేష్ , ఎండి యూసుఫ్,పిట్టల బోనేష్ ,ముత్తోల రాములు ,పిట్టల బాలయ్య, గుడ్డోళ్ల యాదగిరి, గోనెల బోనేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రాత్రిలో రెండు దేవాలయాల్లో చోరీలు

- తండాలో గుళ్లపై దొంగల దాడి... రెండు హుండీలు మాయం
- దేవాలయాల్లో భద్రత పెంచాలని భక్తుల డిమాండ్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 20:** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం కడియాలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని రెండు దేవాలయాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. కడియాలకుంట తండాలోని సేవాలాల్ మహారాజ్ దేవాలయం మరియు బూరుగడ్డ తండాలోని ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీలు చోరీకి గురయ్యాయి.సేవాలాల్ మహారాజ్ గుడిలో ఇటీవలే నూతనంగా హుండీ ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు.అయితే దొంగలు రాత్రి వేళలో హుండీని ఎత్తుకెళ్లడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూరుగడ్డ తండాలోని ఆంజనేయస్వామి గుడి హుండీని సైతం దొంగలు ఎత్తుకెళ్లి సమీప వ్యవసాయ పొలంలో పగలగొట్టి అందులోని కానుకలను అపహరించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.ఒకేరోజు తండా పరిధిలోని రెండు దేవాలయాల్లో చోరీ జరగడం కలకలం రేపింది.భక్తుల ఆరాధ్య దైవాల గుళ్లలో దోపిడీలు జరగడంపై తండా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు వెంటనే దర్యాప్తు చేసి నిందితులను గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు.దేవాలయాల పరిసర ప్రాంతాలలో భద్రతా చర్యలు పెంచాలని కోరుతున్నారు.

## బంజారాలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ

- ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






**తొలి అక్షరం/నర్సంపేట ఫిబ్రవరి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్యశారద.బంజారా బిడ్డలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ ఆవరణలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ బంజారా బిడ్డలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని అన్నారు. నూతనంగా ఎన్నికైన గిరిజన సర్పంచులు, కౌన్సిలర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.సేవాలాల్ మహరాజ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలను ఇప్పటికే ప్రవేశ పెట్టామని,3500 ఇందిరమ్మ ఇండ్లు గాక నియోజకవర్గంలో ఎస్టీలకు ప్రత్యేకంగా మరో 250 ఇండ్లు అందించామని అన్నారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్,ఆర్డీఓ ఉమారాణి,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణ రెడ్డి,సేవాలాల్ ఉత్సవ సమితి చైర్మెన్ గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకారం

- పార్టీలు పక్కన పెట్టి అభివృద్ధి చేయాలి
- షాద్ నగర్ శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 20:** షాద్‌నగర్ మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.చైర్మన్‌గా అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్‌గా అందె మోహన్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ రంగల సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం పార్టీ ఏదైనా గెలిచిన వారందరూ సమర్థులే.ప్రజలు ఇచ్చిన తీర్పు గొప్పది. పార్టీలకు అతీతంగా పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. యువ కౌన్సిలర్లు అధిక సంఖ్యలో ఎన్నిక కావడం అభినందనీయమని, యువశక్తిని ప్రజాసేవలో చాటాలని సూచించారు. ఎమ్మెల్యేగా తాను ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం విషయాన్ని తెలియజేయగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేసి అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.హెచ్ఎండిఏ ద్వారా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మీ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తా...: ఎంపీ డీకే అరుణ హామీ

- 9వ వార్డు కౌన్సిలర్ అశోక్‌కు అభినందనలు తెలిపిన ఎంపీ



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 20:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డు కౌన్సిలర్ అశోక్ గెలుపొందిన నేపథ్యంలో పాలమూరు ఎంపీ డీకే అరుణను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి.కౌన్సిలర్ పుష్పగుచ్ఛం అందజేసి ఎంపీని సన్మానించి అభినందనలు తెలిపారు.ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు. 9వ వార్డు సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కౌన్సిలర్ మాట్లాడుతూ...ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ భేటీతో షాద్‌నగర్ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపు రానుందని పార్టీ వర్గాలు ఆశ భావం వ్యక్తం చేశారు.

